పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించాలి

కేజీబీవీ తనిఖీలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

చిల్పూరు, ఫిబ్రవరి 6: పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. మండలంలోని రాజవరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌తో పాటు స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థులకు వసతి సౌకర్యం కోసం నిర్మించిన గదులను వినియోగించుకోవాలని ప్రత్యేక అధికారి ప్రశాంతికి సూచించారు. పాఠశాల మరమ్మతు పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గదుల కిటికీలు, తలుపుల పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వంటగదిని పరిశీలించి, విద్యార్థుల భోజనం కోసం వినియోగిస్తున్న కూరగాయలను పరిశీలించారు. పరీక్షల సమయం సమీపించినందున విద్యార్థులందరూ హాజరుకావాలని సూచించారు. గణితంపై పట్టు సాధించేందుకు స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. ఇతర వసతులపై కలెక్టర్ ఆరా తీయగా క్రీడా వస్తువులు సరిపోను లేవని, డిజిటల్ తరగతుల పరికరాలు రిపేర్ చేయించాలని ఆయన తీసుకొచ్చారు. భూగర్భ జలాలు అడుగంటినందున బోరులో నీరు తక్కువగా వస్తున్నదని స్పెషల్ ఆఫీసర్ వివరించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం చిల్పూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి, ధరణి పెండింగ్స్, ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు, ధ్రువీకరణ పత్రాల జారీ గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, తహసీల్దార్ సరస్వతి, డీటీ రామారావు, ఎంఆర్ఐ చీకటి వినీత్‌కుమార్, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీవో మధుసూదనాచారి పాల్గొన్నారు.

ఆపరేషన్ స్మైల్ టీంకు అభినందన

అదనపు డీసీపీ రవి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ఏఎస్సై రాజమౌళి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 6: స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ ఆపరేషన్ స్మైల్ టీంను అనదపు డీసీపీ అడ్మిన్ ఎన్ రవి గురువారం అభినందించారు. స్టేషన్ ఘన్‌పూర్ ఆపరేషన్ స్మైల్ టీం ఇన్‌చార్జి ఏఎస్సై రాజమౌళి, సభ్యులు ఘన్‌పూర్ ఉమెన్ పీసీ ప్రియాంక, లింగాల ఘన్‌పూర్, చిల్పూర్ హెడ్ కానిస్టేబుల్ నాసర్, రఘునాథపల్లి, లింగాలఘన్‌పూర్ కానిస్టేబుల్ యాకయ్య, రాజేశ్ నెల రోజులుగా ఏడుగురు బాల కార్మికులను గుర్తించి, చైల్డ్ వెల్ఫేర్ సొసైటీకి అప్పగించారు. ఈ మేరకు అదనపు డీసీపీ ప్రశంసా పత్రం అందజేసినట్లు ఏఎస్సై రాజమౌళి తెలిపారు.

9న విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 6 : పదో తరగతి విద్యార్థులకు ఈ నెల 9న మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు డీటీఎఫ్ మండల అధ్యక్షుడు అంచూరి సురేశ్ తెలిపారు. జఫర్‌గఢ్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ డీటీఎఫ్, ఆవోపా(ఆర్యవైశ్య అఫిషియల్స్, ప్రొఫెషనల్) సంయుక్త ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జఫర్‌గఢ్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించే పరీక్ష రాసేందుకు ప్రతి పాఠశాల నుంచి నలుగురు చొప్పున విద్యార్థులు హాజరయ్యేలా హెచ్ఎంలు సహకరించాలని కోరారు. ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆవోపా నాయకులు బెలిదె పూర్ణ చందర్, రాజ్ కుమార్, డీటీఎఫ్ బాధ్యులు వెంకటపతి, వేణు, శ్రీకాంత్, మెడికల్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

'మంచుప్పల దళితుల సమస్యలను పరిష్కరించాలి'

పాలకుర్తి, ఫిబ్రవరి 6 : మండలంలోని మంచుప్పల గ్రామంలో కొన్నేళ్లుగా నెలకొన్న దళితుల సమస్యలను పరిష్కరించాలని భారత్ జోడో జాతీయ కన్వీనర్ యోగేంద్ర యాదవ్‌ను తెలంగాణ హై కోర్టు న్యాయవాది ఎండీ సాధిక్ ఆలీ కోరారు. ఈ సందర్భంగా సాధిక్ ఆలీ మంచుప్పల దళితుల భూ పోరాటం గురించి వివరించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఎన్నికల సమయంలో దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పి ఏడాది గడుస్తున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సమస్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

దివ్యాంగులకు ఉపకరణాల శిబిరం

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 6 : కలెక్టరేట్‌లో వివిధ మండలాల దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం గురువారం నిర్వహించినట్లు జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ తెలిపారు. ఈ శిబిరంలో జిల్లా వ్యాప్తంగా 230 మంది పాల్గొని సహాయ ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలింకో కంపెనీ అధికారులు రాజబాబు, అభిషేక్, అఖిలేశ్, సీడీపీవో రమాదేవి, సీనియర్ ఫీల్డ్ అధికారి రాజు, సదానందం, సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-332462

WANTED

jobs Apply Now!

★శ్రీ ఆర్ముఖ బార్ & రెస్టారెంట్ కరీమాబాద్ యందు పనిచేయుటకు వర్కర్లు వెంటనే కావలెను. సంప్రదించగలరు. సెల్ : 8019803598.
NTW-326593

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఇసుకను తోడేస్తున్నారు

- గ్రామాల్లోని వాగుల నుంచి తరలిస్తున్న అక్రమార్కులు
- పట్టించుకోని అధికారులు
- ఇప్పటికే తగ్గిన భూగర్భ జలాలు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు

వడ్లకొండలో అక్రమంగా డంపు చేసిన ఇసుక

జనగామ రూరల్, ఫిబ్రవరి 6 : మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న వాగుల్లో నుంచి కొందరు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ప్రస్తుతం ఇసుకకు భారీ డిమాండ్ ఉండడంతో వాగుల్లోని ఇసుకను తోడేస్తున్నారు. పలు గ్రామాల్లో అక్రమంగా డంపులు ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. మండలంలోని వడ్లకొండ, గానుగుపహాడ్, వెంకిర్యాల, ఎర్రగోల్లపహాడ్, చీటాకోడూర్, యశ్వంతాపూర్, తదితర గ్రామాల్లో చాటుగా ఇసుక దందా నడుస్తోంది. ఇక్కడ డంపులు ఏర్పాటు చేసుకుంటున్నారు. కేవలం ఇసుక దందా కోసం ట్రాక్టర్ యాజమానులు ఒకటిగా ఏర్పడి వ్యాపారం చేస్తున్నారు. వీరు గతంలో మట్టి నుంచి ఇసుకను తయారు చేసి విక్రయించే వారు. ఇప్పుడు వాగుల్లో సహజంగా ఇసుక రావడంతో గుట్టుచప్పుడు కాకుండా తోడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికే వడ్లకొండ శివారులో ఉన్న వాగు నుంచి వందలాది ట్రాక్టర్ల ఇసుకను తరలించుకుపోయారు. మరికొందరు చాటుగా పలు ప్రదేశాల్లో డంపులు ఏర్పాటు చేసి, అవసరం అయితే అక్కడి నుంచి తరలిస్తున్నారు. ఎవరైన ఇండ్లు కట్టుకుంటామని ఇసుక కావాలని అడిగితే సుమారు రూ.3వేల నుంచి రూ.4వేల పైనే అమ్ముతున్నారు. లేకుంటే ఇసుక దొరకదని చెబుతున్నారు.. వాగుల్లో ఉచితంగా దొరికే ఇసుకను అందినంకాడికి దోచుకోని పేదలను పీడిస్తున్నారు. ఈ ఇసుక దందా అర్ధరాత్రి మొదలుకొని తెల్లవారుజాము వరకు సాగుతున్నది. ముందుగా ఇసుక ట్రాక్టర్ వెళ్లే దారిలో బైక్‌పై కొందరు వెళ్లి ఎవరైనా పోలీసులు, రెవెన్యూ అధికారులు తనిఖీలు చేస్తున్నారా? అని తెలుసుకోని రూట్ క్లియర్ చేసి డ్రైవర్‌కు సమాచారం ఇస్తున్నారు. దీంతో దర్జాగా ఇసుక రవాణా జరుగుతోంది. ఎవరైనా అధికారులు ఉన్నా వారిని మేనేజ్ చేస్తుడడంతో ఇసుక ట్రాక్టర్లకు ఎదురు లేకుండా పోతోంది. ఇప్పటికే మండలంలో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయి. ఇసుకను మరింత తోడితే ఉన్న నీటి నిల్వలు తగ్గి పోతాయని పలువురు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇసుక అక్రమ దందాపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 6 : మండలంలోని ఆకేరు వాగు పరిహవక ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రామ్ చరణ్ గురువారం తెలిపారు. జఫర్‌గఢ్ ఠాణాలో ఆయన మాట్లాడుతూ మండలంలోని తిడుగు ఆకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆకేరు వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక లోడ్‌తో వెళుతున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని, పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్లను సీజ్ చేసి, ఓనర్లు, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే 87126 85045 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

బచ్చన్నపేట : పడమటికేశ్వాపూర్‌లో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం


జనగామ రూరల్ : ఎర్రకుంట తండాలో సమావేశంలో పాల్గొన్న క్లస్టర్ ఇన్‌చార్జి జూకంటి శ్రీశైలం

స్వాధీనం చేసుకున్న గుట్కాలతో పోలీసులు

నిషేధిత గుట్కా స్వాధీనం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 6 : డివిజన్ కేంద్రంలో రూ.56వేల విలువైన నిషేధిత గుట్కాను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్, సీఐ కే శ్రీధర్ తెలిపారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్‌లోని గంచి మిస్రిమాల్‌కు చెందిన శ్రీసాగర్ కిరాణా షాపులో అనుమతులు లేకుండా గుట్కాను అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.41వేల విలువైన అంబర్ ప్యాకెట్లు, రూ.5వేల విలువైన ఆర్ఆర్ గుట్కా, రూ.10వేల విలువైన జేకే ప్యాకెట్లను స్వా ధీనం చేసుకుని, సీజ్ చేశారు. దాడుల్లో ఎస్సై వినయ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో తనిఖీ చేస్తున్న పోలీసులు

జనగామలో తనిఖీలు

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 6 : జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్, పలు పాన్‌షాపుల్లో పోలీసులు, డ్రగ్ కంట్రోల్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద ప్రదేశాల్లో బ్యాగులు, సంచులు, షాపుల్లో డాగ్ స్క్వాడ్‌తో సోదాలు చేశారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు కలిగి ఉన్నారేమోనని తనిఖీలు చేశారు. దీంతో ప్రజలు ఏం జరిగిందోనని కొంత భయపడ్డారు. కార్యక్రమంలో పోలీసు, డ్రగ్ కంట్రోల్ అధికారులు పాల్గొన్నారు.

బండి వెంకటేశ్, దార వివేక్, కుంచాల కార్తీక్

రాష్ట్రస్థాయి పోటీలకు పల్లగుట్ట క్రీడాకారులు

చిల్పూరు, ఫిబ్రవరి 6 : రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన బండి వెంకటేశ్, దార వివేక్, కుంచాల కార్తీక్ ఎంపికైనట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ బాధ్యుడు ఎన్‌సీ భగత్, కొండా రవి గురువారం తెలిపారు. జనవరి 31న జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజీలో జరిగే 11వ రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు వివరించారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 6 : కూనూరు పాఠశాలలో మండల ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఇన్‌చార్జి ఎంఈవో రఘునందన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాలు వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు వినూత్న పద్ధతిలో బోధించాలన్నారు. విద్యార్థులందరికీ అపార్ ఐడీ జనరేట్ అయ్యేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు పద్మ, షారోనీ, రామ్మూర్తి, ఆర్పీలు వెంకటేశ్వర్లు, మహేందర్, సీఆర్పీలు పుట్ట స్వామి, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గులాబీ జెండాలు ఎగుర వేయాలి

- జనగామ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిద్ధిలింగం పిలుపు
- పలు గ్రామాల్లో క్లస్టర్ స్థాయి బీఆర్ఎస్ సమావేశాలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 6 : ప్రతి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులనే గెలిపించుకునే బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడిపై ఉందని జనగామ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం అన్నారు. గురువారం మండలంలోని పడమటికేశ్వాపూర్, లింగంపల్లి, బండనాగారం, లక్ష్మాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సిద్ధిలింగంతోపాటు జిల్లా సీనియర్ నాయకులు పసుల ఏబేలు, గజ్జెల నర్సిరెడ్డి, మామిడాల రాజు, తిప్పారపు విజయ్ మాట్లాడుతూ పదేళ్లు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కేవలం ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో ఆబాసు పాలైందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రతి కార్యకర్త విభేదాలు వీడి, సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థులనే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీలుగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో చేపట్టిన సంక్షేమ ఫలాలనే ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. సమావేశంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మద్ది కుంట రాధ, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు భైరి బాలమల్లు, నూకల నర్సింహారెడ్డి, రాజనర్సులు, రాజుగౌడ్, నూకల రమేశ్‌రెడ్డి, గోపాల్, చల్లా తిరుపతిరెడ్డి, మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధం

జనగామ రూరల్ : స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని క్లస్టర్ ఇన్‌చార్జి, మాజీ కౌన్సిలర్ జూకంటి శ్రీశైలం అన్నారు. మండలంలోని ఎర్రకుంట తండా, యశ్వంతాపూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతి కార్యకర్త పాటుపడాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు నీల యాదగిరి, గుర్రం నాగరాజు, యెనగందుల కృష్ణ, మాజీ సర్పంచులు గుగులోత్ మంజుల, శంకర్ నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ గండి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

'తీన్మార్ మల్లన్న భేషరుతుగా క్షమాపణ చెప్పాలి'

మాట్లాడుతున్న రెడ్డి సంఘం జేఏసీ నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 6 : రెడ్డి కులస్తులకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భేషరుతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని స్టేషన్ ఘన్‌పూర్ రెడ్డి సంఘం జేఏసీ నాయకులు హెచ్చరించారు. గురువారం మండలంలోని ఇప్పగూడలో జేఏసీ చైర్మన్ కొండం రాజారెడ్డి, కార్యదర్శి ఒట్టె రత్నాకర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో కలిసి జీవిస్తున్న కులాల మధ్య చిచ్చు పెట్టి, కుల ఘర్షణలకు ఆజ్యం పోసేలా తీన్మార్ మల్లన్న మాట్లాడడం సరికాదన్నారు. ఒక కులాన్ని అవహేళనగా దుర్భాషలాడడం అతడి అవివేకానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో గట్ల మల్లారెడ్డి, జూలుకుంట్ల రాజశేఖర్ రెడ్డి, న్యాయం బుచ్చిరెడ్డి, జూలుకుంట్ల ప్రకాశ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నర్సింహారెడ్డి, రొండ్ల రాజిరెడ్డి, న్యాయం వెంకట్‌రెడ్డి, మినుకూరి రాంచంద్రారెడ్డి, చుక్కారెడ్డి, న్యాయం సంపత్‌రెడ్డి, ఒట్టె మహెందర్‌రెడ్డి, నెలమంచి రాంరెడ్డి, పసునూరి యాదవరెడ్డి, బుర్ర దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు స్పెషల్ డ్రైవ్

దేవరుప్పులలో ఓహెచ్ఎస్ఆర్‌ను పరిశీలిస్తున్న శ్రీకాంత్

దేవరుప్పుల, ఫిబ్రవరి 6 : వేసవిలో తాగు నీటి సమస్యలు రాకుండా ఈ నెల 10 వరకు అన్ని గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీకాంత్ అన్నారు. మిషన్ భగీరథ బృందం మండలంలోని దేవరుప్పుల, కొత్తవాడ, కామారెడ్డిగూడెం, మన్పహాడ్, గొల్లపల్లి గ్రామాల్లో గురువారం పర్యటించింది. ఈ సందర్భంగా ఈఈ శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణలోనే ఉత్తమ భగీరథ నీటి సరఫరా జిల్లాగా జనగామకు గుర్తింపు ఉందన్నారు. మల్లన్న సాగర్ రిజర్వాయర్ నీరు మధోల్ వద్ద ప్యూరిఫికేషన్ చేసి జిల్లా అంతటికి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 96 ఓహెచ్ఎస్ఆర్‌ల ద్వారా 32 గ్రామపంచాయతీ పరిధిలోని 11766 కుటుంబాలకు నల్లాల ద్వారా తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో భగీరథ అధికారులతో పాటు ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి, గ్రామాల్లో నీటి సరఫరా ఉద్యోగులు సమన్వయంతో సమస్యలు గుర్తించి, పరిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో భగీరథ డీఈ సంధ్య, ఎంపీవో సురేశ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, వాణిశ్రీ పాల్గొన్నారు.

డప్పులు పంపిణీ చేస్తున్న భాస్కర్

కళాకారులకు డప్పుల పంపిణీ

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 6 : జఫర్‌గఢ్‌లోని డప్పు కళాకారులకు గ్రామానికి చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ బొడ్డు భాస్కర్ గురువారం డప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లతో ఎస్సీ కాలనీ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమం కోసం డప్పులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తాటికాయల హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ తాటికాయల ఎల్లయ్య, నాయకులు బొడ్డు ఎల్లస్వామి, కుంటాల గోలయ్య, సోమయ్య, సింహాద్రి, ఎల్లయ్య, మహేందర్, బాబు, పెంటయ్య, నర్సయ్య, సురేశ్ పాల్గొన్నారు.

విద్యార్థినులను కొట్టిన ఉపాధ్యాయురాలు

ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు

పాలకుర్తి, ఫిబ్రవరి 6 : ఉపాధ్యాయురాళ్ల మధ్య గొడవ విద్యార్థినుల పాలిట శాపంగా మారింది. విద్యార్థినులు మరో ఉపాధ్యాయురాలితో మాట్లాడారని తరగతి ఉపాధ్యాయురాలు విద్యార్థినులను కొట్టిన ఘటన పాలకుర్తిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు గురువారం పాఠశాలకు వచ్చి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలితో గొడవకు దిగారు. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులు ఎస్ సిరి, ఎల్ శ్రావ్య, జే సిరి, సీహెచ్ సిరిచందన, బీ ఆశ్విత తొమ్మిదో తరగతి చదువుతున్నారు. ఈ క్రమంలో విద్యార్థినులు ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలు కృష్ణవేణితో మాట్లాడుతున్నారు. గమనించిన గణిత ఉపాధ్యాయురాలు, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి వారిని తరగతిలో ఉండకుండా బయట ఎందుకు ఉన్నారంటూ ఆగ్రహంతో కొట్టారు. టీచర్ల మధ్య గొడవలు ఉండడం వల్లనే తమ బిడ్డలను కొట్టారని విద్యార్థినుల తల్లిదండ్రులు మండల కేంద్రానికి చెందిన జోగు ఇందిరమ్మ, పరకాలకు చెందిన మల్లయ్య, సురేశ్ టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు వచ్చినా గేటు తీయకపోవడంతో పిన్సిపాల్, టీచర్లతో గొడవకు దిగారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ సరస్వతిని వివరణ కోరగా విద్యార్థినులు బయట తిరుగుతుంటే ఉపాధ్యాయురాలు రమాదేవి కేవలం మందలించిందని, కొట్టలేదని తెలిపారు.

బాధిత కుటుంబానికి 'పల్లా' ఆర్థికసాయం

బాధితులకు ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 6 : మండలంలోని లింగంపల్లిలో పసుల భిక్షపతి కుమార్తె సరస్వతి మృతి చెందగా విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వెంటనే తనవంతుగా రూ.5 వేల ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ మేరకు గురువారం కార్యకర్తల ద్వారా బాధిత కుటుంబానికి డబ్బులు అందజేశారు. అలాగే, పీఏసీఎస్ వైస్ చైర్‌పర్సన్ మద్దికుంట రాధ రూ.2,016, మద్దికుంట రాజిరెడ్డి రూ.2వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేశం, బొడ్డు హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

సత్తయ్య కుటుంబానికి..

ఆర్థికసాయం అందిస్తున్న రాజిరెడ్డి

జనగామ రూరల్, ఫిబ్రవరి 6 : మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన దేవరబోయిన సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు పాశం రాజిరెడ్డి గురువారం పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. నాయకులు దేవరబోయిన ఆంజనేయులు, సంపత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ


నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, ఫిబ్రవరి 6: సింగరాజుపల్లి– నీర్మాల రో